అంతా నా ఇష్టం!

- సర్వీస్ రోడ్డులో భారీ స్క్రాప్ దుకాణం నిర్వహణ
- కన్నెత్తి చూడని అధికారులు



ఐఎన్‌ఎస్ ఏకశిల రక్షణ గోడకు ఆనుకుని సర్వీస్ రోడ్డుపై డంప్ చేసిన స్క్రాప్

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు గొందేశివాని పాలెం నుంచి చిన్న ములగాడకు వెళ్లే దారిలో ఐఎన్ ఎస్ ఏకశిల రక్షణగోడకు ఆనుకుని ఓ భారీ స్క్రాప్ దుకాణం నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల అవస రాలను పట్టించుకోకుండా సుమారు అర కిలో మీటరు దూరం వరకు ఇనుప,ప్లాస్టిక్ స్క్రాప్‌ను ఇక్కడ డంప్ చేస్తున్నాడు. ఈ సమస్య ఆర్నెల్ల నుం చి ఉంది. అయినా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ మార్గం నుంచి పిలకవానిపాలెం,గొం దేశివానిపాలెం,ములగాడ, ఎదురవానిపాలెం ప్రాం త వాసులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సర్వీసు రోడ్డులో స్క్రాప్ డంప్ చేయడమే కాకుండా అక్కడే ఎల్‌పీజీ సిలెండర్ సాయంతో కట్ (ముక్కలు) చేయడం, స్క్రాప్ తుప్పు దులపడం చేస్తున్నారు. దీంతో ఇనుప చువ్వలు, గాజు ముక్కలు రోడ్డు మీద పడి వాహనదారులు, పాదచా రులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల టైర్లకు ఇనుప ముక్కలు గుచ్చుకుని ప్యాచ్‌లు అవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని ములగాడ, గొందేశివానిపాలెం నివాసులు కోరుతున్నారు.

కార్మికుల ఆత్మీయ కలయిక

యారాడ తీరం వద్ద కార్మికుల సందడి



ఆత్మీయ కలయికలో కార్మికులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు

మల్కాపురం: నిత్యం పని ఒత్తిడిలో ఉండే కార్మికులు ఇలాంటి ఆత్మీయ కలయిక ద్వారా ఎంతో ఆనందం పొందుతారని షిప్‌యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, మేనేజర్ ప్రకాష్ అన్నారు.హాల్‌షాప్ డిపార్టమెంట్ కార్మికుల ఆత్మీయ సమావేశం యారాడలో ఆదివారం జరిగింది. కోవిడ్ కారణంగా ఇలాంటి కార్యక్రమాలకు దూరం గా ఉన్నామని, ఇప్పుడు కలుసుకోవడం ఆనందం గా ఉందన్నారు. కార్మికులు క్రికెట్, కబడ్డీ వంటి ఆటలు ఆడి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు హరి,రామచంద్రరావు,వీరబాబు,డిపార్టమెంట్ సూపర్‌వైజర్ రాంజీ తదిత రులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వివాహ రిసెప్షన్‌లో పెళ్లికుమార్తెకు కరపత్రం అందిస్తున్న జియ్యాని శ్రీధర్



92వ వార్డులో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు



ఓటర్లకు కరపత్రాలు అందిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

గోపాలపట్నం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ సీపీ బలపరి చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను తొలి ప్రాధా న్యత ఓటు వేయాలని ఆ పార్టీ నాయకులు కోరుతు న్నారు. జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఒక ఇంట్లో పెళ్లి రిసెప్షన్ జరుగుతుండగా పెళ్లి కూతురు ఓటు కలిగి ఉండడంతో ఆమెకు కరపత్రాలు అందించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెదుళ్ల శ్రీనివాస రావు, జియ్యాని మారుతి, వాసా బంగారి రెడ్డి పాల్గొన్నారు.

- 91, 92 వార్డుల్లో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అప్పలస్వామి, గుణిశెట్టి శ్రీనివాసరావు, కంపర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

58వ వార్డులో..

మల్కాపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య కోరారు. వార్డు పరిధి శ్రీరామ్‌నగర్,శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆదివారం ప్రచారాం సాగిం చారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు కృష్ణ, ధర్మాల వేణుగోపాలరెడ్డి, చుక్క వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- 61వ వార్డు పరిధి మల్కాపురం,ప్రకాష్‌నగర్, ప్రియదర్శినికాలనీలో జరిగిన ప్రచారం కార్యక్ర మాల్లో ఆయా ప్రాంతాల పార్టీ నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

62వ వార్డులో..

సింధియా: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుసుధాకర్‌కు మద్దతుగా 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.సత్యనారా యణ, నక్కా సూర్యనారాయణ, సంతోష్, రామకృ ష్ణ తదితరులు పాల్గొన్నారు.

- ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌కు తొలిప్రాధా న్యత ఇవ్వాలని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ములక లపల్లి ప్రకాష్ కోరారు. పారిశ్రామిక వేత్త ఎం.అ ప్పారావును ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎస్ మాధవ్‌ను ఆయన నివాసంలో కలిసి సత్కరించారు.

గీతాభవన్‌లో నక్షత్రమాల పూజలు



కృష్ణ భగవానుడికి పూజలు చేస్తున్న అతిథులు

డాబాగార్డెన్స్: గీతా ప్రచార సమితిని ప్రారంభించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక కల్యాణార్థం నక్షత్రమాల పేరిట 27 నక్షతాలకు.. 27 సార్లు భక్తు లందరిచే సామూహిక విష్ణు సహస్ర నామ పారా యణ నిర్వహించారు. ముందుగా గీతా మందిరం లో వేంచేసిన విశ్వరూప సహిత శ్రీకృష్ణార్జున ప్రతిష్ఠ మూర్తులకు, గోసహిత శ్రీకృష్ణ భగవానుని ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆధ్యా త్మిక ఉత్సవంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ మురళీకృష్ణ భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం వల్ల విశ్వశాంతి కలగడమే గాక పాల్గొన్న వారందరికీ శుభాలు కలుగుతాయని అభి లషించారు. గీతా ప్రచార సమితి గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ఉత్సవాలను ఆయన ప్రశంసించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ప్రచార సమితి గౌరవ అధ్యక్షుడు వై. కృష్ణమూర్తి, అధ్యక్షుడు సీహెచ్ విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త ఎంవీ రాజశేఖర్, కార్యదర్శి ఎం. వనజాదేవి, జీవీఆర్ ప్రసాద్, లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

ఎర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక దర్శనాలు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం లో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం పాల్గుణ మాసం ఆదివారం పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ నేతృ త్వంలో పూజారి ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషే కాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలు ఏర్పాటు చేశారు. భక్తులు వంటా వార్పు చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



ప్రత్యేక అలంకరణలో ఎర్నిమాంబ అమ్మవారు

క్లుప్తంగా

కళింగ వైశ్యుల రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో దొడ్డి కిరణ్ తదితరులు

గోపాలపట్నం: గోపాలపట్నం కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో 89వ వార్డు సంతోష్‌నగర్‌లో ఆదివారం రక్త దాన శిబిరం నిర్వహిం చారు. కళిగవైశ్య సంఘం ఐక్యతను చాటేం దుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుం టామని సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె. సూర్యనారాయణ అన్నారు. వార్డు కార్పొరే టర్ దాడి వెంకటరమేష్, వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ రక్త దానం చేసిన వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో గోపాలపట్నం కళింగ వైశ్య సంఘం అధ్య క్షుడు గెబలి మధుసూదనరావు, కార్యదర్శి దామోదరరావు, కోశాధికారి మిన్నారావు, గణేష్, రాధ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చింతాడ సూర్యం, ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌కుమార్

గోపాలపట్నం: ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మె ల్సీ (ఇండిపెండెంట్) అభ్యర్థి చెవ్వేటి జీవన్ కుమార్ ముద్రించిన ప్రచార కరపత్రాలను సీతారామరాజునగర్‌లో భారత సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం ఆవిష్కరించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి జీవన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 19వ క్రమ సం ఖ్యలో ఉన్న తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గండి రాజేశ్వరి, చిన్నారావు, ఎలక వీర్రాజు, గొట్టి వాడ నాగరాజు, శిరీష పాల్గొన్నారు.

నేడు, రేపు జగద్గురు పీఠం ప్రత్యేక కార్యక్రమాలు

తాటిచెట్లపాలెం: ది వరల్డ్ టీచర్ ట్రస్ట్(జగద్గురు పీఠం)లో వ్యవస్థాపకుడు మాస్టర్ ఈకే 39వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6, 7 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు నిర్వ హించనున్నట్లు సంస్థ డైరెక్టర్ చింతలపాటి సత్య దేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం సాగరతీరంలోని మాస్టర్ ఈకే సుం దరవనంలో సామూహిక ప్రార్థనలు, రుద్రా భిషేకం, పూర్ణిమాధ్యానాదులను జగద్గురు పీఠం సోదర బృందం నిర్వహిస్తుందని పేర్కొ న్నారు. మంగళవారం తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఈకే సంస్కృతి సదన్‌లో పేద మహి ళలకు కుట్టుమిషన్లను జగద్గురు పీఠం గౌరవాధ్య క్షుడు డాక్టర్ కె.ఎస్.శాస్త్రి బహూకరిస్తారన్నారు. వృత్తి విద్యల్లో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువ పత్రాలను ఈ కార్యక్రమంలో అందజేయను న్నట్లు సత్యదేవ్ చెప్పారు.

స్నేక్ క్యాచర్ కిరణ్ సేవలు విలువైనవి



కిరణ్‌ను సత్కరిస్తున్న భారతీయ వికాస్ పరిషత్ ప్రతినిధులు

దాబాగార్డెన్స్: మహా విశాఖ నగరంలో స్నేక్ క్యాచర్‌గా, సర్పజాతి సంరక్షకునిగా పేరొందిన రొక్కం కిరణ్‌కుమార్‌ను భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ ఘనంగా సత్కరించింది. నగరం లోని బీవీపీ కార్యాలయంలో కిరణ్ సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో పాటు సర్పాలను రక్షిస్తున్న కిరణ్ కుమార్ సేవలు కొనియాడదగ్గవని అన్నారు. సర్పాల కోసం తాను చేస్తున్న సేవలను గుర్తిం చి సత్కరించినందుకు కిరణ్‌కుమార్ కృతజ్ఞ తలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి జీవీబీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సంస్కార్ ఎంపీ రాజ శేఖర్, శాస్త్రి, సత్యనారాయణ పాల్గొన్నారు.

8న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట

కంచరపాలెం: స్థానిక గొల్లకంచరపాలెం శ్రీరామా సేవా సమాజం(యాదవ్) గ్రామాధ్యక్షుడు పల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 8న దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించ నున్నట్లు సమాజం ప్రతినిధులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. శ్రీమాన్ రేజేటి శ్రీరామాచా ర్యులు సంపూర్ణ పర్యవేక్షణలో కోదండ సీతారామ, సంపత్ వేంకటేశ్వర స్వామి, ధనలక్ష్మి దేవి విగ్రహా లను ప్రతిష్ఠించనున్నామని చెప్పారు. ఈ నెల 11న శనివారం ఉదయం 10 గంటలకు సీతారాములు, సంపత్ వేంకటేశ్వర స్వామి కల్యాణం వేడుకలు ఒకే వేదికపై నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానికులు, భక్తులు పాల్గొ నాలని పల్లా సత్యనారాయణ కోరారు.

శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలు



ఎమ్మెల్యే నాగిరెడ్డిని సత్కరిస్తున్న గౌతంరెడ్డి, ఆలయ పండితులు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డు పరిధి సైమా న్‌నగర్‌లోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మో త్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమ య్యాయి. ఆలయ ధర్మకర్త, వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు పి. గౌతంరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో 5 రోజులు పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభిం చారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే నాగిరెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. విజయవాడ నుంచి చిన్న జీయర్ స్వామి శిష్య బృందం విచ్చేసింది.

అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆది వారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు స్వర్ణపుష్పా ర్చన ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనృసింహ స్వామికి నిత్యకల్యాణం కమనీయంగా జరిగింది.

'టిడ్కో' లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి



టిడ్కో గృహ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఆడారి ఆనంద్‌కుమార్

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి దయానందనగర్, రాజీవ్ కాలనీ, ముత్య మాంబ కాలనీ ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఆదివారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పరిశీలిం చారు. ఆ ఇళ్లల్లో నెలకొన్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆడారి హామీ ఇచ్చారు. అనంతరం ఆయా కాలనీల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పట్టభద్రు లను కోరారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీను, నాయకులు దాసరి శామ్యూల్, మజ్జి నూకరాజు, రామకృష్ణ, పైడిరాజు, జీవా, కన్వీనర్లు రమేష్, త్రినాథ్, హేమ, పి.భవాని గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జీవో 24 అమలులో చిత్తశుద్ధి అవసరం



మాట్లాడుతున్న వీసీ సత్యనారాయణ

సీతంపేట: ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లలో ఒకటో తర గతిలో ఉచిత ప్రవేశం కోసం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 24పై స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు హర్షం వ్యక్తం చేశారు. జీవో 24పై స్వచ్ఛం ద సంస్థల ప్రతినిధులతో బాలవికాస్ ఫౌండేషన్, రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరం సంయుక్తంగా ఆది వారం బీవీకే కళాశాలలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దామోదర సంజీవయ్య లా యూనివర్సిటీ వ్యవస్థాపక వీసీ వై.సత్యనారాయణ మాట్లాడుతూ జీవో నంబర్ 24 అమలులో చిత్త శుద్ధి అవసరమన్నారు. విద్యా హక్కు చట్టం అమ లులో ప్రభుత్వంతోపాటు టీచర్లు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు తక్కువై డ్రాప్ అవుట్స్ ఉన్న నేపథ్యంలో ఈ అంశంపై కూడా దృష్టి సారించాలని కోరారు. జీవో అమలులో లోపాలను స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం దృష్టికి తేవాలన్నారు. సంస్థ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా కానుక వంటి పథకాలు అం దులో భాగమేనన్నారు. పూర్తి స్థాయిలో చట్టాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గౌరీ శంకర్, అబ్దుల్ బేగ్, నరసింహారావు, హరగోపాల్, మధు సూదనరావు పాల్గొన్నారు.

నాటి ఉక్కు ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తి



752వ రోజు ఉక్కు దీక్షలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న మస్తానప్ప

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగిన నాటి ఉక్కు ఉద్యమం నేటి తరానికి ఉద్యమ స్ఫూర్తి అని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు వై.మస్తానప్ప అన్నారు. ఈ మేరకు 752వ రోజు కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలో వైఎస్సార్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మికులు కూర్చొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై.మస్తానప్ప కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు సాగించిన పోరాట ఫలితంగా మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు అటువంటి పోరాటాలు చేయక తప్పదన్నారు. ఉక్కు నిర్వా సితులు చేసిన ప్రాణత్యాగాలను మోడీ ప్రభుత్వం గుర్తు చేసుకోవాలనాన్నరు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే ఉత్పత్తిలో పరుగులు పెడుతూ దేశంలో నంబర్ వన్ పరిశ్రమగా ఎదుగుతుంద న్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీయూసీ నాయ కులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

కళాకారుల వైద్య శిబిరం విజయవంతం



శిబిరంలో కళాకారులకు సేవలందిస్తున్న వైద్యుల బృందం

దాబాగార్డెన్స్: విశాఖ స్మార్ట్‌సిటీ లయన్స్‌క్లబ్, విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వ ర్యంలో దాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆది వారం నిర్వహించిన కళాకారుల మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 300 మంది కళాకా రులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నగ రానికి చెందిన ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో షుగర్, బీపీ పరీక్షలతో పాటు దంత పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ కృష్ణ హారిక, సాయి లక్ష్మి, కృష్ణకీర్తి, ఉమా ప్రవల్లిక పాల్గొని అవసరమైన పరీక్షలు చేసి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. అనంతరం క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీప్రభ ఆ వ్యాధిపై అవగాహన కల్పించారు. ముందుగా స్మార్ట్‌సిటీ అధ్యక్షుడు ఎం. త్రినాథరావు, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉషారాజు శిబి రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ చైర్‌ప ర్సన్ రోహిణిరాజు, క్యాబినెట్ సెక్రటరీ యు. జానకీ దేవి, కోశాధికారి ఐఎస్ఎస్ రాజు, ఎం. విజయలక్ష్మి, ఎం. గోపాల్, కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు కొణతాల రాజు, అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, మెలోడి సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కొంగుబంగారం పైడితల్లమ్మ

- నేడు అమ్మవారి తొలేళ్ల సంబరం
- రేపు ప్రధాన జాతర
- ఉత్సవ కమిటీ ఏర్పాట్లు



పైడితల్లి అమ్మవారి నిజరూపం



పైడిమాంబ పుట్టబంగారం చెట్టు ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుంటున్న భవానీ భక్తులు

కంచరపాలెం: కోరిన వరాలిచ్చే కల్పవల్లిగా.. సం తానలక్ష్మిగా.. భక్తుల పాలిట కొంగుబంగారంగా కం చరపాలెం ఆర్పీ పేట రైల్వే గేటు వద్ద కొలువైన పైడి మాంబ అమ్మవారు విరాజిల్లుతున్నారు. 80 ఏళ్లుగా అమ్మవారి చల్లని దీవెన కోసం వేలాది మంది భక్తులు ఇక్కడి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6వ తేదీ సోమవారం పైడిమాంబ అమ్మవారి తొలేళ్ల సంబరం, 7వ తేదీ మంగళవారం ప్రధాన జాతర నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ నెల 14న మారువారం పండగతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా పైడిమాంబ అమ్మవారి పుట్టబంగారం చెట్టు ఆలయం వద్ద ఆదివారం పెద్ద ఎత్తున భవానీ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ చరిత్ర..

కంచరపాలెం ప్రజలు తమ ఇలవేల్పుగా.. గ్రామదే వతగా పైడిమాంబ అమ్మవారిని కొలుస్తారు. భక్తిశ్ర ద్ధలతో పూజిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడున్న పూర్వీకులు వ్యాపా రాల నిమిత్తం తగరపువలసలో వెలసిన పోలిపిల్లి పైడిమాంబ జాతరకు ఈ గ్రామం నుంచి ఎడ్లబళ్లపై వెళ్లి దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో భీమరశెట్టి గంగన్న అనే వ్యక్తి బండిని మార్గం మధ్యలో ఓ స్త్రీమూర్తి ఆపి ఎక్కికూర్చుంది. ఆమె విశ్వరూపం చూసిన ఆ వ్యక్తి మూర్చతో పడి పోయాడు. ఆ ఎడ్లబళ్లు ఇక్కడికి చేరుకోవడంతో గంగన్న బండిలో దేవతామూర్తి విగ్రహం ప్రత్య క్షమైంది. దీంతో ఊరి చివరన వేపచెట్టు కింద విగ్ర హాన్ని ప్రతిష్ఠించారు. కంచరపాలెం–రామ్మూర్తిపం తులుపేట ప్రజల కష్టాలు తీర్చేందుకు పైడిమాంబ అమ్మవారు 130 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలో ఓ చెట్టు కింద వెలిశారు. అప్పటిలో ఈ ప్రదేశమంతా సున్నపు బట్టీలతో అడవిలా ఉండేదని గ్రామ పెద్దలు చెబుతుంటారు. ఈ విగ్రహానికి మొదట్లో పూజలు జరగలేదు. దాని ఫలితంగా రామ్మూర్తిపం తులుపేట చుట్టూ ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు కలరా, మశూచి, ఆటలమ్మ వంటి అంటువ్యాధు లతో అల్లాడేవారని భావించారు. అప్పటి నుంచి అమ్మవారు నిత్య పూజలందుకుంటోంది. ఆలయం నిర్మించాక 80 ఏళ్లుగా ప్రతి మంగళవారం అన్న దానం, ఏటా మార్చిలో తొలేళ్ల సంబరం, ప్రధాన జాతర, ఘనంగా నవరాత్రి ఉత్సవాలు, ఆఖరు రోజున భారీ అన్నసంతర్పణ వంటి విశేష కార్య క్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు.

ముగిసిన నీలమ్మ జాతర మహోత్సవాలు

అల్లిపురం: అస్సాంగార్డెన్స్‌లో వెలసిన నీలమ్మ వేపచెట్టు అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మం డలి చైర్‌పర్సన్ బొర్రా విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు జోగారావు శర్మ అమ్మవారికి విశేష పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎప్పుడూ ఉండాలని అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన అన్నసమారాధనను వైఎస్సార్‌సీపీ నాయ కుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరిం చారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ బొర్రా విజయలక్ష్మీ శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి శివరాత్రి వార్షిక జాతర మహోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దేవుళ్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు లక్ష్మీకాంతం, కన్నూరు గంగ, భీమ రౌట్టి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.